VISALAANDHRA Phone No. 5301

ఉదయం ★★ Regd No. 203

విశాలాంధ్ర

703709

విశాలాంధ్ర చందాలు

	ఏజంటు ద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	44-35	48-00

దినపత్రిక 15 పైసలు

ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 21 సంచిక 188

విజయవాడ 5-10-71 మంగళవారం

6 పేజీలు 15 పై.

జీపు ప్రమాదంలో 6 గురు పోలీసుల మృతి

కటక్ వద్ద

కటక్, అక్టోబరు 4

ఇళ్ళకిరికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న విరూపనది వంతెన వద్ద ఈ రోజు ఉదయం జరిగిన జీపు ప్రమాదంలో ఆరుగురు పోలీసులు మరణించారు. మరో ఏడుగురు పోలీసులు గాయపడ్డారు.

దేశంలో కార్మిక, కర్షక, విద్యార్థి ఉద్యమ వెల్లువ

ఈపోరాటాలద్వారానే వామపక్షప్రజాతంత్రశక్తులు పురోగమించాలని ప్రారంభోపన్యాసంలో చైర్మన్ డాంగే ఉద్ఘాటన

ప్రజాతంత్ర విప్లవ పరిపూర్తికై విప్లవకర శక్తుల ఐక్యతకు పిలుపు

మాదేనగర్, అక్టోబరు 3

దేశంలో కార్మికవర్గ, రైతాంగ, విద్యార్థుల, మేధావుల ఉద్యమం వెల్లువ పరిణతి చెందుతున్నదని, అయితే పాలక కాంగ్రెసు బూర్జువా దురభిప్రాయాలు, తాత్కార వైఖరి, వామపక్ష శక్తుల అనైక్యత కారణంగా, అభివృద్ధి నిరోధక శక్తులు తిరిగి అధికారంలో చొరబడే ప్రమాదం లేకపోలేదని భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ డాంగే కమ్యూనిస్టు పార్టీ 9వ మహాసభను ప్రారంభిస్తూ హెచ్చరించారు.

వేతన ప్రతిష్టంభన, అధిక ధరలు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా, కార్మికవర్గం పోరాటాలకు సమాయత్తమవుతున్నదని. ఈ పోరాటాల ద్వారానే అభివృద్ధి నిరోధక శక్తులవల్ల ఏర్పడే ప్రమాదాన్ని నివారించి, వామపక్ష ప్రజాతంత్ర శక్తులు పురోగమించగలవని ఆయన ఉద్ఘాటించారు.

భారతదేశంలో ప్రజాతంత్ర విప్లవ పరిపూర్తికై విప్లవకర శక్తులు సమైక్యం గావలెనని శ్రీ డాంగే పిలుపిచ్చారు.

శ్రీ డాంగే ఇంకా ఇలా అన్నారు: పైద్ధాంతిక విభేదాలు ఉన్నప్పటికీ ప్రజాతంత్ర విప్లవసంస్థల తక్షణ కర్తవ్యాలపై అంగీకారానికి రావటానికి మేం వెనుకాడం.

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన కాంగ్రెసులో పీఠికవల్ల అభివృద్ధినిరోధక శక్తులు అధికారంలోకి తిరిగి రావటానికి మార్గం మూసివేయబడిందని ఉద్ఘాటించారు.

దేశంలోని విప్లవకర శక్తులు, మధ్యేమార్గ, మితవాద శక్తులతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవటానికి కాంగ్రెసులోని ప్రజాతంత్ర, వామపక్ష శక్తులు గణనీయమైన పురోభివృద్ధి సాధించాయని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

జాతీయకరణ చర్యలు, రాజ్యాంగ సవరణలు, భారత్ సోవియట్ ఒప్పందం వీటిని బట్టి చూస్తే ఇది రుజువౌతున్నది అని శ్రీ డాంగే తెలిపారు.

భారత చరిత్రలో ఎన్నడూ ప్రజాతంత్ర విప్లవశక్తులు ముందడుగు వేయడానికి ప్రయత్నించిన సామ్యవాదులుకూడ మనల్ని విడిపోతో యుద్ధంగా గాని, దేశంలోని మతోన్మాద పక్షాల రూపంలో విప్లవ ప్రతీఘాతుక శక్తుల ద్వారా వెన్నుపోటు పొడవటం గాని చేస్తూనే ఉందన్నది మన అనుభవం. కాబట్టి మనపై దుర్దశిన బంగ్లాదేశ్ విదారకర ఘటనలుగాని, చైనా మద్దతుతో పాకిస్తాన్ యుద్ధ ప్రమాదంగాని మనకు ఆశ్చర్యంకాదు. వీటిలో వాడుతున్న ప్రసంగ పెట్టుబడిదారీ వ్యవస్థకి సామ్యవాదానికి పూర్తి భిన్నంగా దాన్ని విశేషిస్తూ బలీయమైన శక్తిగా సామ్యవాద ప్రపంచం పురోభివృద్ధి గాంచుతూంది.

సోవియట్ యూనియన్ పేరు చెప్పలేదాడ దేశంలోని పాలకవర్గాలు "మీరు కమ్యూనిస్టులు" అంటూ మనమీద విరుచుకుపడేవారు. అలాటిది డాంగే రుణాలతో గుల్లై, సైలాక్ వడ్డీలతో కొల్లగొట్టబడి, పొరుగు రాజ్యాలతో యుద్ధ ప్రమాదం ఏర్పడేటికి దేశంలోని బూర్జువావర్గం కూడా సోవియట్ యూనియన్‌తో స్నేహాన్ని గురించి చెప్పడం ప్రారంభించారు.

మన పార్టీ మహాసభకు భారత్ సోవియట్ ఒప్పందం ఉత్తేజకరమైన పరిణామం.

వాలుగు మంఖ ద్వారాలు

మహాసభల సందర్భంగా వలంటీర్లకి వాలుగు ముఖ ద్వారాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఒకటి బంగ్లాదేశ్ ముఖద్వారం, రెండవది వియత్నాం ముఖద్వారం, అమరజీవి కృష్ణమేనన్, సుగతన్‌ల గౌరవార్థం మరో రెండు ద్వారాలు నిర్మించారు.

ఈ నెల 1 న గుండెపోటుతో మరణించిన కేరళపార్టీ నాయకుడు ఏ. టి. పున్నూస్ గౌరవార్థం ఒక ద్వారాన్ని రేపు నెలకొల్పుతున్నారు.

వాలుగు కమిషన్లు

మాదేనగర్, అక్టోబరు 4

మహాసభ ప్రతినిధులు అక్టోబరు 7,8 తేదీలలో నాలుగు కమిషన్‌లుగా విడిపోయి చర్చలు జరుపుతారు.

అంతర్జాతీయ పరిస్థితిపై నివేదికపై కమిషన్‌కు కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ సర్దేశాయ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

ముసాయిదా రాజకీయ నివేదికపై కమిషన్‌ను కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ టూపేషగుప్తా కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

రాజకీయ తీర్మానంపై కమిషన్‌కు కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఎస్. కె. కృష్ణన్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

నిర్మాణ వ్యవహారాలపై కమిషన్‌కు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బండ్రి రాజేశ్వరరావు కన్వీనరుగా వ్యవహరిస్తారు.

మహాసభ విశేషాలు

మాదేనగర్, అక్టోబర్ 4

మహాసభకు హాజరయిన 1500 మంది ప్రతినిధులకొరకు పెద్ద భోజనశాలను ఏర్పాటు చేశారు.

ఈ భోజన శాలలో ఒకేసారి 500 మంది భోంచేయవచ్చును. ప్రతినిధుల సౌకర్యార్థం యీ భోజనశాలని మహాసభ స్థలికి దగ్గరలోనే ఏర్పాటు చేశారు.

భోజనానికి అవసరమయిన అన్ని వస్తువులు నియ్యం. టి. కొయ్యరికాయలను రాష్ట్రంలోని శ్రామిక ప్రజలు విశాలంగా అందచేశారని మహాసభ ప్రతినిధి తెలియచేశారు.

మన్నార్ టి తోట కార్మికులు తమకు యాజమాన్యం యిచ్చే 'టీ' సంతలని మహాసభకు విరాళంగా అందచేశారు. అదేవిధంగా పాల్ఘాట్ వ్యవసాయ కార్మికులు అనేక బస్తాల బియ్యాన్ని పంపించారు. మహాసభ అయిపోయే వరకు యీ బియ్యం సరిపోతాయి. వైస్రాయ్ దీవులలోని మత్స్యకారులు, ఇతర కార్మికులు 2 వేల కొబ్బరికాయలను పంపించారు.

దాదాపు 100 మహిళలతోపాటు 500 మంది వాలంటీర్లు ఎప్పుడూ మహాసభ ప్రాంగణంలో వుంటూ తిరిగి ఏర్పాట్లను చేస్తున్నారు.

జమ్మూ, కాశ్మీర్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన 400 మంది కళాకారులు మహాసభలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 4

లోక్‌సభ శీతకాలం సమావేశం నవంబర్ 15 నుండి ప్రారంభమవుతుంది.

సమావేశం డిసెంబరు 22 వ తేదీ వరకు కొనసాగవచ్చునని భావిస్తున్నారు.

గోవిందన్ నాయర్ స్వాగతోపన్యాసం

మాదేనగర్, అక్టోబరు 3

భారతీయ ప్రజాతంత్ర విప్లవ లక్ష్యం అభివృద్ధిగా పురోగమించేందుకై వామపక్ష ప్రజాతంత్ర సంఘటనకొరకై కాంగ్రెస్‌లోపల, వెలుపల వున్న ప్రజాతంత్ర శక్తులను సమైక్య పరచే లక్ష్యాన్ని సాధించేందుకు నూతన పరిస్థితులు తమ ఎత్తడుని మహాసభ ఆహ్వానించిన శ్రీ గోవిందన్‌నాయర్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

"ఐక్య సంఘటన ప్రయత్నంలో కాంగ్రెసుతో అవిరామం పాటుపడుతూనే ఇందిరా మనం నూతన ప్రయోగాన్ని ప్రారంభించాం" అని ఆయన అన్నారు.

"ఈ ప్రయోగం అమలు పరచేందుకై విశిష్ట కార్యరీతితో కూడిన ప్రజాస్వామిక కనీస కార్యక్రమాన్ని మనం రూపొందిస్తున్నాము" అని ఆయన చెప్పారు.

కేరళ రాష్ట్రంలోని కాంగ్రెసులో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు అఖిల భారత స్థాయిలో కన్నా స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నందున యిది సహజమైనదే అని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెసు విప్లవాత్మక రాజకీయ శక్తిగా తయారై కాపలా కాపడ సహాయం చేసింపన్నాడు.

కేరళ యూత్ కాంగ్రెస్ ఐక్యసంఘటన కనీస కార్యక్రమాన్ని ఖరారుచేసింది. ఇది ఫ్యూడల్ భూస్వామ్య ప్రయోజనాలను తీవ్రమైన దెబ్బకొట్టింది మిత్రమ ఆర్థికవ్యవస్థ అన్న విధానాన్ని తిరస్కరించింది

విదేశీ కోటలు ప్రయోగించటం యాజమాన్యాన్ని కొనటం భారతీయం చేయాలంటోంది. అందువల్ల యీ ఐక్యసంఘటన, ఫ్యూడల్ అభివృద్ధినిరోధక, సామ్రాజ్యవాదఅనుకూల శక్తులను వ్యతిరేకిస్తుంది. భారత పునర్నిర్మాణం, అభివృద్ధికొరకు పాటుపడే సంఘటన".

శ్రీ గోవిందన్ నాయర్ (వయసు 41) మిమిషాలు నట్టింపి, వివిధ దేశాల నుండి వచ్చిన పాహార్థ ప్రతినిధులను ఆయన తన ప్రసంగంలో అభినందించారు.

బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటి ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌సాలా నాయకత్వాన వచ్చిన బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గానికి మేం స్వాగతం చెప్తున్నాం" అని శ్రీ గోవిందన్ నాయర్ అనగానే సభ్యులలో హర్షధ్వానాలు, నినాదాలు మిన్ను ముట్టాయి

కోసిగిన్ అల్బీరియా పర్యటన

మాస్కో, అక్టోబరు 4

అల్బీరియాలో నాలుగు రోజులపాటు అధికార పర్యటనకై సోవియట్ ప్రధానమంత్రి అలెక్సీ కోసిగిన్ నేడిక్కడి నుండి బయలుదేరారు.

కోసిగిన్ మొరాకోలో కూడ పర్యటిస్తారు.

బంగ్లాదేశ్ పటష్టమైన ఉద్యోగి విధేయత

న్యూఢిల్లీ, అక్టోబరు 4

పాకిస్తాన్ హైకమిషనరులోని మరో బెంగాల్ ఉద్యోగి బంగ్లాదేశ్ ప్రభుత్వంపట్ల నేడు తన విశ్వాసాన్ని ప్రకటించారు.

ఈ రోజు మధ్యాహ్నం పరీదుద్దీన్ అహ్మద్ అతివాకవక్యంతో హైకమిషన్ కార్యాలయం నుండి తన కుటుంబంతోసహా తప్పించుకొని బయటకు రాగలిగాను హైకమిషన్ కాంపౌండ్ గోడను మధ్యాహ్నం 2 గంటలప్పుడు అహ్మద్, తన భార్య, నలుగురు పిల్లలతోసహా బయటపడుతూ తప్పించుకోగలిగారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వంపట్ల విశ్వాసం ప్రకటించిన బంగ్లాదేశ్ హైకమిషనర్ ఉద్యోగులలో అహ్మద్ పన్నెండవవారు.

హైకమిషన్ కార్యాలయంలో మరో పదిమంది బెంగాలీ ఉద్యోగులను, తమను ఇస్లామాబాద్ విడిచి వేరొకచోటికి బదిలీ చేసారని ప్రకటించారని అహ్మద్ చెప్పారు.

హైకమిషన్ కార్యాలయంలోని పశ్చిమ పాకిస్తాన్ సిబ్బంది బెంగాలీ ఉద్యోగులను చిత్రహింసలకు పెట్టారన్నారు.

వట్టి పుర్యాగానే యీ రోజు హైకమిషనర్ సజ్జాద్ హసీన్ తనను తమ్మీద కొట్టి, నానాదుర్భాషలాడారని తెలిపారు.

కేంద్ర ట్రేడ్ యూనియన్ల సమావేశం; అక్టోబర్ 20 న

మద్రాసు, అక్టోబరు 4

అక్టోబరు 20 వ తేదీన ఢిల్లీలో అన్ని కేంద్రట్రేడ్‌యూనియన్ల, ఫెడరేషన్ల సమావేశం జరగనున్నది.

గత మే మాసంలో ఢిల్లీలో జరిగిన ట్రేడ్‌యూనియన్ మహాసభ నిమిత్తం కన్వీనర్లు శ్రీయుతులు పరీక్ బాంబా (ఎ. ఐ. టి. యు. సి.), సుహేన్ దెబాయ్ (హెచ్. యం. యస్). పి. రామమూర్తి (సి. ఐ. టి. యు) లు పై సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఎ. ఐ. టి. యు. సి తమిళనాడుశాఖ ప్రచార కార్యదర్శి ఒక పత్రికా ప్రకటనను విడుదలచేశారు.

ఆ సమావేశం దర్శించనున్న విషయాలలో కనీస బోనసు అర్హతెత్తు, గ్రాట్యుటీ పథకం, మూత పడిన మిల్లులను, ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకోవటం, ట్రేడ్ యూనియన్ల నిర్బంధాన్ని తగ్గించటానికి ప్రభుత్వ ప్రతిపాదనలు, రానున్న భారత కార్మిక మహాసభ తదితర అంశాలు ఉన్నాయి.

ఈ సమస్య లన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి తగిన నిర్ణయాలను రూపొందించడానికి గాను అక్టోబరు 13 వ తేదీన బొంబాయిలో హెచ్. యం. యస్, ఎ. ఐ. టి. యు. సి. సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశం జరుగనున్నది.

తూర్పుజర్మనీ దౌత్య సిబ్బంది ఆదర్శం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో వున్న జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్ దౌత్య కార్యాలయాలలో జాతీయ దినోత్సవ కార్యక్రమాలను రద్దు చేసుకుని, ఆ మొత్తాన్ని బంగ్లాదేశ్ శరణార్థుల నిధికి కేటాయించారు.

జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్ జాతీయ దినోత్సవం అక్టోబర్ 7వ తేదీన జరుగుతుంది. ఈ ఉత్సవకార్యక్రమాల నిర్వహణ ఖర్చును బంగ్లాదేశ్ నిధికి కేటాయించటం జరుగుతుందని కాన్సుల్ జనరల్ ఫిషర్ విన్న విత్రకారులకు తెలియచేశారు

ఐరోప సమావేశానికి శ్రీమతి సిరిమావో

కొలంబో, అక్టోబర్ 4

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో పాటు శ్రీమతి బండారునాయకే న్యూయార్కు బయలుదేరవచ్చునని తెలుస్తున్నది.

విచ్ఛితమైన సామ్రాజ్యవాద వ్యతిరేక అలీన విదానంకొరకు పోరాటం

అంతర్జాతీయ పరిస్థితిపై నివేదికను ప్రవేశపెడుతూ శ్రీ సర్దేశాయ్ వివరణ

మాదేనగర్, అక్టోబరు 4

"మరింత దృఢమైన, ఖచ్చితమైన సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరిని అనుసరించే అలీన విధానంకోసం భారత కమ్యూనిస్టుపార్టీ పోరాటం కొనసాగిస్తుంది."

"సోషలిస్టుదేశాలతో ముఖ్యంగా సోవియట్ యూనియన్‌తో మరింత సన్నిహిత స్నేహసహకారసంబంధాలకోసం కమ్యూనిస్టుపార్టీ పోరాడుతుంది" అని భారతీకమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభలో అంతర్జాతీయ పరిస్థితిపై ఒక నివేదికను ప్రవేశపెడుతూ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యస్. జి. సర్దేశాయ్ అన్నారు

అలీన విధానంలో భారత ప్రభుత్వం "డబ్బులదే రాజ్య విధానాలను" వ్యతిరేకంగా పార్లమెంటులోపల, వెలుపల బలీయమైన ప్రజాస్వామ్యమాలను కమ్యూనిస్టులు నిర్వహిస్తుందన్నారు, శ్రీ సర్దేశాయ్ ఇలా అన్నారు:

భారతదేశ అలీన విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తుంది.

సోవియట్ దేశాలు, సోవియట్ యూనియన్ యింకా సమాజంలో తీవ్ర పరిణామాలకు కృషి చేస్తున్న శక్తులన్నీ యీ నాడు పరిణామాలని నిర్దేశిస్తున్నాయి

పైగా యిటీవలి సంవత్సరాల్లో "సామ్రాజ్యవాదం, ప్రధానంగా అమెరికన్ సామ్రాజ్యవాదంలో సంక్షోభం, వైరుధ్యాలు మరింత తీవ్రతర మయ్యాయి".

సోషలిస్టు దేశాలను కదలకుండా అవరోధాలు, నిరోధనలను దోరణులను మరింత తీవ్రతర మయ్యాయి".

సోషలిస్టు దేశాలను కదలకుండా అవరోధాలు, నిరోధనలను దోరణులను మరింత తీవ్రతర మయ్యాయి".

కుల వ్యవస్థ నిర్మూలనకై తీవ్ర పోరాటం

—శ్రీ జగ్‌జీవన్‌రామ్ పిలుపు

కొల్హాపూర్, అక్టోబరు 3

హిందూ సమాజంలో కుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, భారతీయ సమాజంనుంచి అస్పృశ్యతను మొత్తంగా తుడిచి పెట్టాలని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నేడిక్కడ పిలుపునిచ్చారు.

సుభాష్‌నగర్ సహకార గృహ నిర్మాణ సొసైటీ వారు చేసిన సన్మానానికి సమాధానం చెబుతూ అయన పై విధంగా అన్నారు.

హరిజనులు యితర మతాలను స్వీకరించినప్పటికీ, అస్పృశ్యత మాత్రం పోలేదని అయన చెప్పారు.

అర్థిక విముక్తి కలగనపుడు అస్పృశ్యతతోలగి పోదని పేర్కొంటూ, భారతదేశంలో సామాజిక - ఆర్థిక పరివర్తనం మాత్రమే నూతన సమాజాన్ని నిర్మించగలదని అన్నారు. అలాంటి విప్లవాన్ని శాంతియుత మార్గాల ద్వారా సాధించాలి. ఇప్పుడు చేపడుతున్న అనేక అభ్యుదయకర చర్యలు అందుకు అవకాశాలని అయన చెప్పారు.

తమలోనున్న అస్పృశ్యతా భావనకి స్వస్తి చెప్పాలని హరిజనులలోని వివిధ కులాలవారికి అయన విజ్ఞప్తి చేశారు.

సంస్కారాలు, కష్టాల సమయంలో మాత్రమే పూర్తి జాతీయ సమైక్యతను సాధించడం చాలదు. నిరాహారులు, ఇటీవల వరదలలో నిర్వాసితులు, ఎలుకలు, గొర్రెలు, తోడేళ్లు అన్నీ ఒకదానిని ఒకటి వెంటాడుకుంటూ కలిసి ఉన్నాయి. అయితే అది సహజమైనది కాదు. నిజమైన ఐక్యత కావాలి అని అయన తెలిపారు.

కాయంతా సమానమని ప్రజలు భావించినప్పుడు మాత్రమే ఐక్యం కాగలదు. సామాజిక అర్థిక విప్లవ సాధనకై పెట్టుబడిదారీ విధానానికి, కుల వ్యవస్థను వ్యతిరేకంగా పోరాటం అవసరమని అయన తెలిపారు.

మంగళగిరిలో లారీ ప్రమాదం యువకుని దుర్మరణం

మంగళగిరి, అక్టోబరు 4

మంగళగిరి బస్‌స్టాండ్ సమీపంలో ఇరుకు రోడ్డుమీద నెట్టింపరు 24 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఎ. పి. కూ 1741 నెంబరు లారీ క్రిందపడి పల్లా లక్ష్మీనరసింహం (18)సం॥ దుర్మరణం పాలైనాడు.

తన తలిదండ్రులతో కడప జిల్లా నుండి వీరు ఇటీవలే ఇక్కడకు వచ్చారని, చేనేత పరిశ్రమలో అక్కడ ఎర్పడిన కష్టపరిస్థితి వలన ప్రజలు తెనుపు కొరకు మంగళగిరి వచ్చి మగ్గం నేసుకుంటున్నారని, పనిపాడుగా నందర్భంగా మృతుని సోదరుడు వెనుకనుండగా లారీ క్రింద పడ్డాడని తెలుస్తున్నది. ఈ యువకుని మరణం. మాస్త్రీ ప్రజకుల మహాదారుణంగా వున్నది. (పి.వి)

మంగోలియాలో చైనా విమాన ప్రమాద ఘటన

చైనా ధృవీకరణ

పెకింగ్, అక్టోబరు 3

మంగోలియాలో నెట్టింపరు 13 న తమ విమాన మొకటి పేలిపోయిందని చైనా విదేశాంగశాఖ నేడు ధృవీకరించింది.

పేలిపోయిన విమానం సోవియట్ విమానమని పేర్కొంటూ విమానం తన మార్గాన్ని కోల్పోయి తరువాత పేలిపోయిందని విదేశాంగశాఖ ప్రకటించింది.

విమానం పేలిపోవటానికి సంబంధించిన వివరాలను తెలుపుతూ మంగోలియా అధికారులకు క్షమాపణలు చెప్పుకున్నామని విదేశాంగశాఖ తెలిపింది.

విదేశాంగశాఖ అధికారి యీ విషయాన్ని తెలియజేస్తూ విమానంలో ఎంతమందివున్నదీ ఆ విమానం ఏ రకానికి చెందినదీ తమకు తెలియదన్నారు.

రాజకోట్‌జునాగడలో విషాహారం భుజించిన వ్యక్తులు

రాజకోట్, అక్టోబరు 4

గుజరాత్‌లోని రాజకోట్, జునాగడ్ పట్టణాలలో విషాహారం భుజించినందు వలన 45 మంది పరిస్థితి విషమంగా తయారైంది.

రాజకోట్‌లో స్థానిక కళాశాల హాస్టల్‌లో 30 మంది విద్యార్థులు గత రాత్రి ఆహారం తీసుకున్న అనంతరం వాంతులు చేసుకున్నారు. తరువాత వారిని ఆస్పత్రికి జేర్చారు.

పన్న జాగాడ్‌లో పొరపాటుగా విషపు గింజలను తిన్న 10 మందిని ఆస్పత్రిలో జేర్చించారు, వారి పరిస్థితి విషమంగా ఉన్నది.

నైవేలీనుంచి విద్యుత్ సరఫరా బంద్

ఉద్యోగుల సమ్మె ఫలితంగా

మద్రాసు, అక్టోబరు 4

నైవేలీ లిగ్నైట్ స్టేషన్‌కు చెందిన జూనియర్ ఉద్యోగులు సూపర్వైజర్లు కొనసాగిస్తున్న సమ్మె ఫలితంగా అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు పంపే విద్యుత్ సరఫరా అన్నీ ఆగిపోయాయి

తమిళనాడు విద్యుత్‌బోర్డు ప్రతినిధి ఒకరు నేడిక్కడ పై విషయం చెప్పారు.

సమ్మెలో 1000 మంది జూనియర్ ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు

నైవేలి నుంచి విద్యుత్ సరఫరాలు ఆగిపోయినందువల్ల ప్రస్తుతం కేరళ, మైసూరు రాష్ట్రాల నుంచి విద్యుత్ సరఫరా అవుతోంది.

కడపున తైం పెంచాలని కొంతమంది ఉద్యోగుల చేతనలు పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తున్నారు.

కాంగ్రెసు నిర్మాణ స్వరూపంలో మార్పుకై డిమాండ్

కాంగ్రెసు సోషలిస్టు ఫోరంచే

జైపూర్, అక్టోబరు 3

నిన్నటినుండి జరుగుతున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదించడానికిగాను, విదేశీ, ఆర్థిక విధానాలపైన, కాంగ్రెసు నిర్మాణ స్వరూపంపైన తీర్మానాలను కాంగ్రెసు సోషలిస్టు ఫోరం కేంద్ర కన్వీనింగ్ కమిటీ తుదిరూపు మివ్వనున్నది.

ఈ కమిటీ మంగళవారం, బుధవారం నాడు సమావేశం కానున్నది.

ఈ సమావేశానికి 6 గురు కేంద్ర మంత్రులు శ్రీయుతులు మోహన్ ధారియా, రసూల్‌దాదెడ్డి, ఎ. కె. గుప్తార్, కె. అరి, జేమ్, కె. యస్. సింగ్, బాలగోవిందవర్మలు, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. నీలమ్ సంజీవరెడ్డి హాజరుకానున్నారు.

కాంగ్రెసులో ప్రవేశిస్తున్న అవకాశవాద శక్తులను తనిఖీలు పెట్టాలని నిన్నటి సమావేశంలో ఫోరం సభ్యులు ఐక్యంగా వత్తిడి తీసుకవస్తారని ఫోరం ప్రతినిధి ఒకరు తెలిపారు.

సోషలిజం వైపు గమనాన్ని అడ్డుకొనే ఉద్దేశ్యంతో కాంగ్రెసులో అవకాశవాద శక్తులు ప్రవేశిస్తున్నాయి. అవసరమైతే కాంగ్రెస్‌పార్టీ నిర్మాణం నుంచి అభివృద్ధి నిరోధక శక్తులను తొలగించాలని కూడా డిమాండ్ చేస్తాం అని ప్రతినిధి తెలిపారు.

రానున్న శాసనసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల ఎంపికకుగాను కేంద్రసంస్థకాన్ని అర్హతలను సూచిస్తుంది. అభ్యర్థుల ఎంపిక విషయములో రాష్ట్రాలలో పెత్తందారీ విధానాన్ని పోరం వ్యతిరేకిస్తుంది. సోషలిస్టు భావాలకు అంకితమైన వారికి మాత్రమే పార్టీ టిక్కెట్లు యివ్వాలని పోరం డిమాండ్ చేస్తుందని ఆ ప్రతినిధి చెప్పారు.

అర్థికరంగంలో జాతీయకరణ విధానాన్ని కొనసాగించాలని పోరం వాంఛిస్తున్నది. విదేశీ ఎయిల్ కంపెనీలను, జౌళిమిల్లులను వెంటనే జాతీయం చేయాలని పోరం డిమాండ్ చేస్తుంది.

బ్యాంకుల జాతీయకరణ అనంతరం పరిస్థితి జైపూర్ సమావేశం సమీక్షిస్తుంది. దరల విధానాన్ని అదుపులో పెట్టడానికి ఈ సమావేశం కొన్ని సూచనలు చేస్తుందని ఆ ప్రతినిధి చెప్పారు.

కాంగ్రెసు పార్టీలోని క్రియాశీల సభ్యుల నిర్వహణంపై తీవ్రమైన సూచ్చు రావాలని కాంగ్రెసుపార్టీ కార్యదర్శికి సమర్పించిన వినతికలో కాంగ్రెసు సోషలిస్టు ఫోరం సూచించింది.

మైత్రీ ఒప్పందంపై శ్రీ ధారియా ప్రసంగం

భరత్ - సోవియట్ ఒప్పందంవలన అలీన విధానానికి సంబంధించి భారతదేశం తన స్వేచ్ఛను కోల్పోయిందని చేస్తున్న వాదనను కేంద్ర ప్రణాళికా స్టేట్ మంత్రి శ్రీ మోహన్ ధారియా ఖండించారు.

వాగపూరులో నేడు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ఈఒప్పందం సరైన మార్గంలో ఒకదర్శ, ప్రపంచంలో భారత ప్రతిష్టను పెంచింది. ఈ ఒప్పందం ఉభయుల్రా ప్రయోజనకరం అని అయన చెప్పారు.

సోవియట్ ఎదుకుబడికోసం భరత్ వెడుతుందనే భయాందోళన నిరాధారమైనదని శ్రీ ధారియా అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై విచారణ కమిటీ

ఏ. ఐ. సి. సి లో తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 3

ప్రభుత్వ రంగసంస్థల పనితీరును పరిశీలించే నిమిత్తం ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించాలన్న ఒక అనధికార తీర్మానాన్ని నిన్నటి సమావేశంలో ఏ. ఐ. సి. సి. పరిశీలించనున్నది.

యంగ్‌టర్క్ శ్రీ కృష్ణకాంత్ యీ తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. లో ప్రతిపాదిస్తారు.

ప్రభుత్వరంగ సంస్థ యాజమాన్య బోర్డులో తప్పనిసరిగా కార్మికులకి స్థానం కల్పించాలన్న తీర్మానాన్ని కూడ ఏ. ఐ. సి. సి. పరిశీలిస్తుంది.

ఏ. ఐ. సి. సి సమావేశం అనధికార తీర్మానాల దర్పణ 4 లేక 5 గంటలు కేటాయించవచ్చు.

భారత-సోవియట్ ఒప్పందం

భారత-సోవియట్ ఒప్పందాలపై కార్యవర్గం ప్రతిపాదించే తీర్మానాన్ని ఏ.ఐ.సి.సి పరిశీలిస్తుంది.

శ్రీమతి ఇందిరాగాంధి యిటీవల మాస్కో పర్యటన వలితంగా కార్యవర్గం మైత్రీ ఒప్పందానికి సంబంధించినకొత్త తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చని భావింపబడుతున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో పర్యటన అనంతరం వెల్లడిన సంయుక్త ప్రకటనలో "తూర్పు పాకిస్తాన్" బదులు "తూర్పు బెంగాల్" పదాన్ని వాడేందుకు సోవియట్ అంగీకరించిందని, సోవియట్ వైఖరిలో వచ్చిన మార్పును యిది సూచిస్తున్నదని కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి చెందిన వర్గాలు తెలుపుతున్నాయి.

నూరుల్ హసన్‌చే బాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 4

కేంద్ర విద్యా, సాంఘిక సంక్షేమ స్టేట్ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు తన బాధ్యతలను స్వీకరించారు.

28 మందితో రాష్ట్ర మంత్రివర్గం

ఢిల్లీలో ముఖ్యమంత్రిచే సూచనప్రాయంగా వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 3

రాష్ట్ర మంత్రివర్గ సభ్యులసంఖ్య 28 కు చేరవచ్చని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ సూచన ప్రాయంగా తెలియజేశారు.

వెనుకబడిన కులాలకు, వెనుకబడిన ప్రాంతాల వారికి విస్తృత ప్రాతినిధ్యం యిచ్చిన తర్వాత తమ మంత్రివర్గ సభ్యుల సంఖ్య 28 కి చేరవచ్చన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యీ రోజు సాయంత్రం యిక్కడకు వచ్చారు

తమ మంత్రివర్గసభ్యుల రెండవ జాబితాను తుదిరూపమివ్వే విషయమై ప్రధాన మంత్రి, యితర కాంగ్రెసు అగ్రనాయకులతో అయన చర్చలు జరుపుతారు.

ఇక్కడకు రాగానే అయన ఉమాశంకర దీక్షితుని కలుసుకున్నారు. ప్రధాన మంత్రి రేపు ఉదయం కలుసుకుంటారు.

రెండవ జాబితాలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు అత్యధికంగా వుంటారని, తెలంగాణాకు చెందిన వారు ఒకరు లేక యిద్దరు వుండే అవకాశం కలదని అభిజ్ఞ వర్గాలు తెలియ జేస్తున్నవి.

విజయవాడలో కుటుంబ నియంత్రణ శిబిరం పూర్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 3

విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఆగస్టు 22 వ తేదీన ప్రారంభించిన 4 వ, ట్యూబెక్టమీ శిబిరం మొత్తం 541 ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేయటంతో, అక్టోబరు 1 తేదీతో యీ శిబిరం ముగిసింది.

శిబిరం ముగింపు సందర్భాన జరిగిన సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ గద్దె పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

జిల్లా డిప్యూటీ కుటుంబనియంత్రణ అధికారి శ్రీ ఎస్. పి. ఎస్. కె. ఖాదికిరామాజాన శిబిర నిర్వహణ విషయాలను తెలియజేశారు.

మొత్తం 541 ఆపరేషన్లు జరిగినట్లు తొట్లవల్లూరు నుండి 459, విజయవాడ మున్సిపల్ ఏరియా నుండి 124, వేలంటూరు నుండి 65, పెద అవుటపల్లి నుండి 54, పీర్లపాడు నుండి 27, పీరవల్లి 6, ఇతరులు 6 గురు శ్రీమన్ ట్యూబెక్టమీ ఆపరేషన్స్ చేయించుకొన్నట్లు తెలిపారు.

ఈ సందర్భంలో ట్యూబెక్టమీ ఆపరేషన్స్ విషయమై ప్రదానం జరిపి, కేసులను కలిగిరానికి తెచ్చిన శ్రీ పి. హెచ్. జమలయ్య (పమటు) శ్రీ మాజీక్యాలలాను (పోరంకి), కుమారి కె. సత్యవతమ్మ (విజయవాడ) లకు బహుమతులను అందజేశారు.

ఢిల్లీ గురుద్వారాల పరిపాలనా నిర్వహణ బిలు

న్యూఢిల్లి, అక్టోబరు 3

ఢిల్లీ గురుద్వారాల పరిపాలన నిర్వహణను సంబంధించిన సమగ్ర ముసాయిదాను ఢిల్లీ, పంజాబులకు చెందిన శిక్కు నాయకులు నేడిక్కడ తుది రూపు మివ్వారు.

1925 నాటి ఎంకాలు శిక్కు గురుద్వారాల చట్టం మంచి ఫలితాలను యివ్వలేదని శిక్కు నాయకులు భావించారు.

శిక్కు నాయకుల సమావేశానికి విర్దిన్ కౌర్ అధ్యక్షత వహించారు. ప్రధానమైన శిక్కు సంస్థల పరిశీలనార్థం ప్రస్తుత బిల్లును పంపడం జరగాలని.

పశ్చిమాసియాకు ఎగుమతులు

కోడకోర్, అక్టోబరు 3

పశ్చిమాసియాకు సాంప్రదాయక వస్తువులను ఎగుమతి చేయకుండా, ఇంజనీరింగ్ వస్తువులను ఎగుమతిచేస్తే భారత ఎగుమతుల గణనీయంగా పెరగగలవని సౌదీ అరేబియాలోని భారత రాయబారి శ్రీ టి. టి. ఏ అబ్దుల్లా అన్నారు.

శ్రీ అబ్దుల్లా నిన్న యిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ సౌదీ అరేబియాలో భారత్ వాణిజ్యం గణనీయంగా పెరిగిందన్నారు. 1967 లో 7 కోట్ల రూపాయల (అరబ్ కరెన్సీ) విలువవాణిజ్యం జరగగా 1971 నాటికి 11 కోట్ల రూపాయలకు చేరుతున్నదన్నారు.

మృతుల సంఖ్య పెరుగుదల

పశ్చిమబెంగాల్ తుపాన్‌లో

కలకత్తా, అక్టోబరు 3

పశ్చిమబెంగాల్‌లో ఇటీవల సంభవించిన తుపాన్ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 35 కు పెరిగిందని నేడిక్కడ తెలియ వచ్చింది.

మిర్యాదిల్లాలో 9మంది, బర్దాన్‌జిల్లాలో ఏడుగురు, మిర్షపూర్‌జిల్లాలో ఏడుగురు, నాడియాజిల్లాలో నలుగురు 24పరగణాల జిల్లాలో మరో ఇద్దరు మరణించారు.

రహ్మాన్‌కు నేపాల్ ప్రధాని హామీ

భాట్మండూ, అక్టోబర్ 3

బంగ్లాదేశ్‌కు విదేయత ప్రకటించిన నేపాల్‌లోని పాక్ దౌత్యోద్యోగి ముస్తాఫిజుర్ రహ్మాన్ విదేశ పౌరునిగా దేశంలో ఉండేందుకు అనుమతి ఇస్తామని నేపాల్ ప్రధాని కీర్తినిధినిస్తా హామీ ఇచ్చారు.

మిస్తాతో సమావేశం అనంతరం బంగ్లా దౌత్యోద్యోగి ముస్తాఫిజుర్ రహ్మాన్ ఈ విషయం వెల్లడించారు. బంగ్లాదేశ్ ప్రత్యేక దూతగా నేపాల్‌లో పని చేసేందుకు తాను యత్నిస్తానని అయన అన్నారు.

ఇక్కడి భారత అధికార్లతోగాని, గత మాసంలో ఇక్కడికి వచ్చిన బంగ్లాదేశ్ ప్రతినిధివర్గంతోగాని తనకు సంబంధం లేదన్నారు. భారత్ వెళ్ళే ఆలోచన మీకు ఉన్నదా? అని విలేకరులు ప్రశ్నించారు.

"ప్రస్తుతం నాకు అట్టి అభిప్రాయం లేదు ఏమి చెయ్యాలో, ఏమి చెయ్యకూడదో అన్నింటికన్నా ముఖ్యంగా నేపాల్‌లోని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇచ్చే అదేశాలను నేను అనుసరిస్తానన్నాను."

గత జూన్ నుండి బంగ్లాదేశ్‌కు విధేయత ప్రకటించే విషయమై ఆయన ఆలోచిస్తున్నారు. అయితే గత వారం ఇస్లామాబాద్‌కు తిరిగి రావలసిందిగా ఉత్తర్వులు వచ్చినపుడు ఆయన ఈ తుదినిర్ణయం తీసుకున్నారు.

బంగ్లాదేశ్‌పై నేపాల్ వైఖరి గూర్చి ఆయన చెప్పారు. "ప్రస్తుత పరిస్థితిలో నేపాల్ వైఖరి హర్షణీయంగా ఉంది. ప్రతిదేశం తన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలికదా! "న్యాయమైన పరిష్కారానికి వాస్తవికవైఖరి చేపట్టవలసిందిగా పాకిస్తాన్‌కు నేపాల్ ఆనమ్యంగా సలహా చెప్పినందుకు సంతోషించాలి. నేపాల్ ప్రభుత్వానికి సంప్రదింపు కలిగించే పనులేమీ చేయను" అన్నాడు.

నూతన రాయబారికి చుక్కెదురు

బంగ్లాదేశ్‌కు విధేయత ప్రకటించిన భాట్మండూలోని ముస్తాఫిజుర్ రహ్మాన్ స్థానానికి కొత్త బంగ్లాదౌత్యాధికారి అత్తిక్‌ఉల్లాఖాన్‌ను పాక్ నైతిక ప్రభుత్వం నియమించింది.

ప్రవవంత మంతటా వున్న పాక్ దౌత్యోద్యోగులంతా బంగ్లాదేశ్ విధేయత ప్రకటిస్తున్నారనేవార్త అమర్య ఖాన్‌ను గుట్టు దన్నుకు కాపుండా ఎంపించారని ఇక్కడి బంగ్లా దౌత్యవర్గాలు తెలిపాయి.

నేపాల్ ప్రభుత్వానికిగాని, పాక్‌దౌత్య కార్యాలయానికిగాని, ఖాన్‌ను పంపుతున్న విషయం తెలపలేదు. అందుకు దౌత్యకార్యాలయం వద్ద గేటు కాపలావాడుకూడా ఖాన్‌ను లోనికిఅనుమతించలేదని అవర్గాలు తెలిపాయి.

భాట్మండూ విమానాశ్రయంలో ఖాన్‌కు స్వాగతం పలకడానికి నేపాల్ ప్రభుత్వ ప్రతినిధులుగానీ, పాక్ దౌత్య కార్యాలయ సిబ్బంది కాపీ రాలేదు.

శరణార్థులకు విరాళం

రాజ్‌కోట్ కలెక్టర్‌చే

రాజ్‌కోట్, అక్టోబరు 3

రాజ్‌కోట్ జిల్లాకలెక్టర్ శ్రీ రామానాథన్ నేడిక్కడ బంగ్లాదేశ్ శరణార్థులకు గానుగు, 2 లక్షల 51 వేల మొత్తాన్ని విరాళాన్ని గుజరాత్ గవర్నర్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో గవర్నర్ శ్రీమన్నారాయణ్ ప్రసంగించారు.

1947 లో మతం పేరుతో దేశ విభజన జరిగిన విషయంపట్ల విచారం వ్యక్తంచేస్తూ, తత్ఫలితంగా ఇప్పుడు బంగ్లాదేశ్ కష్టాలు నెదుర్కొంటున్నదని అయన అన్నారు.

అన్ని మతాలవారు సహనం వైఖరితో వ్యవహరించాలని శ్రీ శ్రీమన్నారాయణ్ ఉద్బోధించారు.

'తూర్పు పాక్ డెమోక్రటిక్ పార్టీ' డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 3

తూర్పు విభాగానికి స్వయంప్రతిపత్తి యిచ్చే రీతిగా పాకిస్తాన్ భవిష్యత్ రాజ్యాంగం వుండాలని "తూర్పు పాకిస్తాన్ డెమోక్రటిక్ పార్టీ" నేడు డిమాండ్ చేసినట్లు పాక్ రేడియో తెలిపింది.

ఈ పార్టీ కార్యవర్గం ఢాకాలో సమావేశమయింది. పార్టీ 8 అంశాల కార్యక్రమాన్ని రాజ్యాంగంలో చేర్చవలసిందిగా యాహ్యాఖాన్‌కు సమావేశం విజ్ఞప్తి చేసింది. సమావేశానికి నూరుల్ అమిన్ అధ్యక్షత వహించారు. తూర్పుపాకిస్తాన్‌కోసం ఎన్నిసార్లు పాక్ ప్రజాకోసం సంతం అడిగారు గత మాసం తమారుచేసిన పార్లమెంటు పెట్టు బడుల షెడ్యూలును పునర్వ్యవస్థీకరించాలని సమావేశం డిమాండ్ చేసింది

కలకత్తా, అక్టోబరు 3

భారత్ నుండి తిరిగి వచ్చే శరణార్థులకై పాక్ సైన్యం నిర్మించిన శిబిరాలలో ఒక్క శరణార్థి కూడా లేకపోవటం అమెరికా ప్రతినిధుల సభ ఎక్కువు సీనర్ ఫ్రీరింగ్ నేడిక్కడి చెప్పారు.

పీపుల్స్ పార్టీలో చేరేది లేదు

నేషనల్ అవామిపార్టీ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 4

రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న పీపుల్స్ పార్టీతో ఎలాంటి పొత్తు పెట్టుకోవాలని బెలూచిస్తాన్ శాఖ నేషనల్ అవామీపార్టీ (వలీగ్రూపు) నిర్ణయించిందని పాకిస్తాన్ ప్రెస్సు ప్రకటించింది.

1970 డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో బెలూచిస్తాన్‌లోని 20 ప్రాంతీయ అసెంబ్లీ స్థానాలకుగాను నేషనల్ అవామీపార్టీ 10 స్థానాలు గెల్చుకున్నది. తర్వాత ఇటీవలే ఇండిపెండెంట్ సభ్యులుకూడా అందులో చేరారు.

కాబట్టి ఇప్పుడు నేషనల్ అవామీపార్టీ బెలూచిస్తాన్‌లో మెజారిటీ పార్టీగావుంది.

వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఇటీవల (వలీ గ్రూపు) నేషనల్ అవామీపార్టీ, జమాయత్ - ఉలేమా - ఇ - ఇస్లామ్ పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

ఎక్కువ పార్టీ విధానాన్ని అనుసరించడం వలనేనేగా ముస్లింలీగ్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి అబ్దుర్‌ఖాన్ ఇటీవల అధ్యక్షులు యాహ్యాఖాన్‌ను కోరాడు.

ఇటీవల తూర్పుబెంగాల్‌లో యాహ్యాఖాన్ ఎన్నుకు చేసిన మంత్రివర్గంలో అబ్దుర్‌ఖాన్ సభ్యుడుగా వ్యవహరిస్తున్నారు.

కాదీరోగి లీడర అనే వత్రిక పై విషయం తెలిపింది.

రహస్యపత్రాలకై గాలింపు

ఢాకా, అక్టోబరు 3

బంగ్లాదేశ్‌కు సంబంధించిన బానిస రహస్యపత్రాలకోసం పాకిస్తాన్ ప్రభుత్వం పెద్ద ఎత్తున గాలింపు ప్రారంభించిందని ప్రభుత్వ వర్గాలు నేడు తెలిపాయి. లాహోర్ ఇండస్ కాంటోన్మెంట్ హోటల్‌లో ఈ పత్రాలను ఎవరో దొంగిలించారు. అన్ని విమానాశ్రయాలలో ప్రత్యేక నిఘా ఉంచారు.

బంగ్లాదేశ్ రాజకీయ పరిస్థితి, శరణార్థుల పరిస్థితి గురించి బానిస పహాయక, పునరావాస సంస్థ ఈ పత్రాలను తయారు చేసింది. అన్ని జిల్లాల్లో బానిస బృందం నాయకుడు జాన్ తెల్లి వద్ద నుండి ఈ పత్రాలు అపహరించబడ్డాయి. ఈ విషయం వివేదించడానికి అయన ఇస్లామాబాద్‌లోని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయానికి వెళ్తున్నారు.

ఈ పత్రాలకోసం పరిశోధించవలసిందిగా విదేశ కార్యాలయ సిబ్బందికి భద్రతా సిబ్బందికి పాక్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

చౌకడిపోలకై డిమాండ్

తెనాలి, అక్టోబరు 3

నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నందున మున్సిపల్ కౌన్సిలు ఆందోళన చెందుతూందని, ప్రతి వార్డుకు ఒక చౌకడిపో పెట్టించి, కార్డు పద్ధతిమీద ప్రజలకు తగినన్ని నిత్యావసరాలు సరఫరా చేయించవలసిందిగా తెనాలి రెవిన్యూ డివిజనలు అధికారులారిని కోరుతూ మొన్న జరిగిన తెనాలి మున్సిపల్‌కౌన్సిలు తీర్మానం చేసింది. సమావేశమునకు చైర్మన్ శ్రీ ఇండ్ల పల్లయ్యగారు అధ్యక్షత వహించారు.

పాత తరానికి ప్రాధాన్యత

ఎన్. ఎన్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 3

తమ పార్టీలోని పాత తరపు నాయకులు నాయకత్వం నుండి వెంటనే వైదొలగాలని కొందరు చేసిన సూచనను సిండికేట్ నాయకుడు శ్రీ యస్. యస్. మిశ్రా నేడిక్కడ విమర్శించారు.

శ్రీ కామరాజ్, శ్రీ మొరార్జీదేశాయ్ నాయకత్వం నుండి వైదొలగాలన్న సూచన పూర్తిగా అసంబద్ధమైనదని అయన అన్నారు.

సిండికేట్ యువజన విభాగం విజ్ఞప్తి

సమర్థవంతమైన ప్రతిపక్షంగా వ్యవహరించేందుకై అవసరమైతే అంతర్గత ఎన్నికలను చేపట్టాలని సిండికేట్ యువజన విభాగం సిండికేటును కోరింది.

సిండికేట్ యువజన విభాగం రెండు రోజులు సమావేశమై ఉపాధి కల్పించే విద్యా విధానాన్ని చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ మరొక తీర్మానాన్ని చేసింది.

లిసోతో రాజుకు శ్రీ గిరి సందేశం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

న్యూఢిల్లీ, అక్టోబరు 3

భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ రోజు లిసోతో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా లిసోతో రాజుకు అభినందన సందేశం పంపారు.

"ఈ శుభ సందర్భంగా మా ప్రభుత్వం, ప్రజల తరపున నేను మీకు అందచేస్తున్న అభినందనలను స్వీకరించండి. మీ అయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని శ్రీ గిరి తమ సందేశంలో పేర్కొన్నారు.

సర్దేశాయ్ నివేదిక

(1వ పేజీ తరువాయి)

పరిస్థితిలో కర్తవ్యాలను నిర్వహించడానికి తగిన స్థోమత గలిగి ఉన్నాయి.

తృతీయ ప్రపంచ దేశాలలోని భారత దేశ పరిస్థితిలో మరొక ప్రధానాంశం తల ఎత్తింది. గుత్త పెట్టుబడిదారీ శక్తుల మధ్య కీచులాటలు వైరుధ్యాలు ఎప్పుడూ ఉండనివ్వండి. వారందరూ తమ అపారమయిన లాభాలను రక్షించుకోవడం ప్రారంభించారు. దీని భారాన్ని అంతా వారి వర్గం కార్మికవర్గంపైనా నూతనంగా అభివృద్ధి చెందుకున్న బడుగుదేశాలమీదా రుద్దుతున్నారు.

"అయుధాల పోటీని, దూరమణలకూ, ఆ తర్వాత మొత్తం సామ్రాజ్యవాదాన్నే అంతం" చేయకుండా సమాజంలోని భేదాలు, సాంస్కృతిక స్థాయిని పెంచడం అసాధ్యం.

సామ్రాజ్యవాద శక్తులు దెబ్బతినడమనే స్థితిలో ఎడ్డాయనేది స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ శక్తుల బలాబలాల పోషణిజపై పునరించ మొగ్గడంతో ఈ దారిద్ర్యక సత్యం రుజువవుతోంది

ఉదాహరణకు సోవియట్ - ఎక్సిమజర్మనీ ఒప్పందం, పోలెండ్ - ఎక్సిమజర్మనీ ఒప్పందాలను చెప్పవచ్చు రెండవప్రపంచ యుద్ధానంతరం ప్రపంచమంగా యూరప్ లో యుద్ధానంతర పరిహారాన్ని ఎక్సిమ జర్మనీ వారు గుర్తించారు, దూరమణలూపిస్తేనే, జాత్యహంకార సిద్ధాంతం దివాలాతీసిందని పై ఘటనలు తెలుపుతున్నాయి.

సోవియట్ రక్షణ పాటవం పెరుగుదలకూ, కాంతిరక్షణకూ, సామ్రాజ్యవాదులకూ వారి జాబితాలకూ, వ్యతిరేకంగా పోరాడుతున్న మూడవ స్వతంత్రదేశాలకు నమ్మకమైన మిత్రుడిగా సోవియట్ యూనియన్ విశ్వసనీయమైన పాత్ర వహించింది. ఇటీవల జరిగిన సోవియట్ - అరబ్ ఒప్పందం దీనిని ప్రతిబింబిస్తుంది.

భారతదేశం, చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి ప్రజల చైతన్య వంతులయ్యారు, వామపక్షం వైపు గొప్ప మొగ్గు వచ్చింది. (అయితే ఇది అవసరంగా ఫలితం గమిస్తోంది.) భారత ఉపఖండంలోనూ దక్షిణాసియా, ఆగ్నేయాసియాలోనున్న మన పొరుగు దేశాలలోకూడా ప్రచండమైన రాజకీయ వెల్లువ వస్తోంది.

బంగ్లాదేశ్ పోరాటం

ప్రజా చైతన్యం గురించి చెప్పున్న ఈ సందర్భంలోనే బంగ్లాదేశ్‌లోని మహా తరప్రజాచైతన్యాన్ని గుర్తించాలి, అమెరికా అయుధాలు, ధనంతో పాకిస్తాన్‌ఎప్పుడైనప్పటికీ కొనసాగుతున్న వలస దోపిడీకి వీరికనకూ వ్యతిరేకంగా ఈ పోరాటం జరుగుతున్నదనే విషయం ప్రాముఖ్యమైనది. ఈ పోరాటం పీలో, వెంటో కూడుకుంటూ ఒకచెంపపెట్టు, పక్కన పాక్ సైనిక ముఠా అమెరికన్ సామ్రాజ్యవాదుల చేతిలో పని ముట్టు మాత్రమే.

అందువల్ల బంగ్లాపోరాటం, పూర్తి స్వాతంత్ర్యం సా

సూటిగా సమాధానాలు చెప్పలేక కప్పదాట్లతో మార్క్సిస్టుల ప్రకటన

భద్రాచలం సమితిలోని అవినీతిపై మరికొన్ని వాస్తవాలు

(విశాలాంధ్ర విలేకరి)

భద్రాచలం, అక్టోబరు 3

భద్రాచలం సమితిలో మార్క్సిస్టుపార్టీవారి ఆశ్రిత పక్షపాతం, తెదితెర అవకతవకలపై విశాలాంధ్ర ప్రచురించిన సమాచారానికి సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేసిన మార్క్సిస్టు పార్టీ డివిజన్ కమిటీ ప్రకటన యొక్క బండారాన్ని బయటపెడుతూ డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఒక ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో ఇలా వుంది:

భద్రాచలం సమితిలో అవినీతి దాలా జరుగుతున్న మార్క్సిస్టుపార్టీ యొక్క బండారం బ్రతి. తప్పుడు ఎద్దులను గురించి విశాలాంధ్ర పెట్టినట్టు 7 వ తేదీ సంచికలో విస్తృతంగా పేర్కొన్నది. కాని ఆ ప్రకటనలోని అంశాలకు మార్క్సిస్టులు నోటిగా సమాధానం చెప్పకుండా తప్పించుకుంటూ ప్రజాశక్తిలో ఒక ప్రకటన చేశారు. ఇప్పటికీ మేము పేర్కొన్న అంశాలపై వివరణను సిద్ధంగా వున్నాము. అది రుజువు చేసేందుకు సిద్ధంగా వున్నాము.

భద్రాచలం సమితి ప్రైంలర్ ద్వారా గనుక జిల్లా కలెక్టర్ చూచినట్లయితే ఎన్నెన్ని కోటా పెరిగింది. ఈ విషయం అందరికీ తెలుసు. కాని తమ కృషి వలననే కోటా పెరిగినట్లు బ్రాగుతున్నారు.

మొదట కోటాలో వీరు తమకు సంబంధించిన వారికి మాత్రమే ఎన్నెన్ని కోటాలు పంచారు అనేదే మా ఆక్షేపణ. ఇది యథార్థం, మొదటి కోటాలో కమ్యూనిస్టుపార్టీతో సంబంధం వున్న బాగోకపరికీ యివ్వలేదు. మంజూరు కాని వారి పేర్లతో సహా విశాలాంధ్రలో ప్రచురించాం. ఇంతకూ శ్రీ కొమరం భీమ్ము పెట్టుకొన్న దళ భాక్తుపై జిల్లాకలెక్టర్ "సందర్శించండు" వారి భద్రాచలం సమితికి పంపిన, ఆతరువాతనే అందరికీ రెండవ కోటాలో ఆవ్వబడ్డాయి. ఈ విషయం రుజువు చేసేందుకు సిద్ధంగా వున్నాం. సమితి మంజూరు చేసిన లిస్టులు బయటపెడితే తెలుస్తుంది.

విశాలాంధ్ర విలేకరి బ్లాకు మెయిల్ చేస్తున్నట్టు అతి అధికారులను బెదిరించుతున్నారని రాశారు. ఇది పరిగ్గా మార్క్సిస్టులే అవలంబిస్తున్నారు. పేనకోట సరిగా పనిచేయడం లేదని సమితి పెనేజర్లు బెదిరించింది ఎవరు?

ఆఫీసు పైన ఇళ్ళను తెప్పించుకోవడం చెప్పినట్లు చేయకపోతే బదిలీలు అవుతారని, వప్పించి అవుతారని బెదిరించడం చేస్తున్నది మీరు కాదా? కమ్యూనిస్టులను అసలు ఆఫీసులోనికి కాలిపెట్టనీయద్దని ఉద్యోగులకు హుకుం జారీ చేసింది మీరు కాదా?

విత్తనాల పంపకం కుంభకోణం

సమితిలో విత్తనాల పంపకంలో జరుగుతున్న అవినీతి బహిరంగ రహస్యమే కదా? సమితి అధ్యక్షులు, అధికార్ల సమక్షంలో విత్తనాలు సక్రమంగా పంచినట్లు పేర్కొన్న గ్రామాలు ఎన్నిమాసారి. రుజువు చేయగలరా?

రెండేసి పెట్టల విత్తనాలు యిచ్చి రెండు రూపాయలు వసూలు చేస్తున్నారని మీ పంచాయతీ కేంద్రమైన నడిపిడి గ్రామంలో మీ పార్టీకి, సంబంధించిన రైతులే (గిరిజనులు) జిల్లా కలెక్టర్ శ్రీ ప్రేమచంద్ మాదూరీగారికి చెప్పలేదా? సమితిలో మీపై అవలంబించే తప్పుడు విధానాలకు ఇంత కన్నా సాక్ష్యం కావాలా?

బంధుప్రీతి

కొత్తూరు నారాయణపురం ఆ గ్రామం హాస్టల్ వాచ్‌మెన్‌గా వున్నది సమితి అధ్యక్షుని బంధువేదేగదా? రోజంతా వ్యవసాయం చేసుకొంటూ రాత్రి పూట ఒక మనిషిని కాపలా వుంచి నెలకు రు. 99 జీతం పుచ్చుకోవడం అన్యాయం.

గ్రామస్తుల అవసరాలకు నుంచి నీటి బావి త్రవ్వితే ఆ బావి ఎక్కడనే వున్న వుగాకు నారుమళ్ళకు బావినీరు కట్టుకొని ప్రజలను నీరు తీసుకోనీయకుండా సమితి అధ్యక్షుని బంధువు అవు చేయడం న్యాయం కాదా? ఈ విషయమై ప్రజలు ఆర్. డి. ఓ. కు దరఖాస్తు పెట్టడం మీకు తెలియదా? అంతేగాదు శ్రీ టి. వి. ఆర్. దండ్రాం తమ్ముడికి గిరిజన కార్పొరేషన్‌లో ఉద్యోగం యిప్పించేయడం నిజంకాదా? శ్రీ దండ్రాం బంధువు అయిన కల్లూరి వాసన్నయ్యకు శ్రీ దండ్రాం దేవుళ్ళ అనే ఖర్రదారికి జిల్లా పారెస్టు ఆఫీసులో యల్. డి. సి ఉద్యోగం యిప్పించలేదా? ఒంగోలుజిల్లానుంచి మీ పార్టీ వ్యక్తి శ్రీ మాల్యాద్రిని రప్పించుకొని అశ్వారావుపేట హైస్కూలు హెడ్‌మాస్టర్‌గా వేయడం అందరికీ తెలిసిందేగదా? కొత్త మార్కెటు గ్రామంలో శ్రీ బండారు దండ్రరావు బంధువు శ్రీ అడపా రామగోపాలరావును టీచరుగా యివ్వడం నిజం కాదా? యిలా ఉదాహరణలు చాలా వున్నాయి. భద్రాచలం సమితిలో టీచర్ల పదే అవస్థలు టీచర్లు నడిగితే తెలుస్తుంది.

పంచాయతీ సమితి జీపు ఎ. పి. హెచ్. నెం. 1174 మధ్యప్రదేశ్‌లోని గొల్లపల్లికి వెళ్ళి అక్కడ ఎరి చూచుకొని రావడం గిరిజనులందరికీ తెలుసు. ఇదే జీపులో శ్రీ చంద్రం, శ్రీ ఇరపా శ్రీనాయుడు పోలీసు స్టేషన్‌కు వెళ్ళడం. అక్కడనుండి కొత్తూరు నారాయణపురం, పోలీసులతో వచ్చారు ఇదే వనిమీద 1971 ఆగస్టు 17 వ తేదీన పూర్తిగా జీపును ఉపయోగించడం మేము రుజువు చేస్తాం. విచారణకు విలుస్తారా? మీ పార్టీ మీటింగులకు ప్రచారాలకు జీపు వాడుకోనందుకు స్థానికులు ఏ పార్టీవారు వాడుకోలేదు. కావాలంటే రుజువు చేస్తాం.

భద్రాచలం డివిజన్‌లో మాపార్టీకి బలం ఎమ్మార్వో లేవని పేర్కొన్నారు. వాస్తవం ఎమిటి? కూనవరం సమితిలో రెండుపార్టీల బలాబలాలు ఎంత? ఈ సమితిలో మార్క్సిస్టుపార్టీకి 6 పంచాయతీలుంటే, కమ్యూనిస్టుపార్టీకి 6 పంచాయతీలున్నాయి. ఇంకా రెండు పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సివుంది. యీ రెండు పంచాయతీలు కమ్యూనిస్టుపార్టీకి బలమైన కేంద్రాలు.

అంతేగాక యీ డివిజన్‌లోని పంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ ఒంటరిగా పోటీ చేసింది. కాని మార్క్సిస్టుపార్టీ భద్రాచలం సమితిలో మంత్రి సిద్దారెడ్డి గ్రూపుతోనూ, కూనవరం సమితిలో మాజీ మంత్రి శ్రీ వెంగళరావు గ్రూపుతోనూ, ఒప్పందం చేసుకొని ఏరోటికారోట ఆ పాట పాడి యీ పంచాయతీ స్థానాన్నైనా సంపాదించుకున్నారు. తుంకు సమితి ఎన్నికల్లో వెంకటాపురం సమితిలో జనసంఘంవారి సహకారం కూడా తీసుకొన్నారు.

ఈ జిల్లాలో మార్క్సిస్టుపార్టీ అనుసరించే తప్పుడు విధానాలు ఎలాంటివో ఇటీవలనే ఆ పార్టీనుండి విడిపోయిన శ్రీ రజబ్‌అలీ ప్రకటనలు యింకా వివరంగా తెలియజేస్తాయి.

హరిజన విద్యార్థులకు సీట్లు

1971 జూన్ 14 వ తేదీన కాసీశరం పంచాయతీ శ్రీ గిడిదేశి మిశాయేలు అను వాడు, అతనే వీరు ఎవ్వరూ లేకుండా కేవలం తరువాతి విద్యార్థి హాస్టల్‌లో సీటు కొరకు దరఖాస్తు పెట్టుకొంటే యిస్తే పరకు యివ్వలేదు.

ఇతని తర్వాత అర్జీలు పెట్టుకొన్న విద్యార్థులందరికీ సీట్లు సమితిలో వున్నవి. మార్క్సిస్టులు ఇతర పేర్లతో చేస్తున్న కాంట్రాక్టు విషయం తీసుకొంటే పేర్కొంటే దానికి జవాబు యిచ్చుకొనే సమ్మెలు లేక పోయాయి. శ్రీ బండారు దండ్రరావు మాపు పేర్లతో సమితిలో కాంట్రాక్టులు చేస్తున్నారు కదా? మీ జవాబులో యీ విషయం వస్తా విందలేదేమి?

విశాఖపట్నంలో చేసే తప్పుడు విధానాలగురించి మేము నిర్దిష్టంగా పేర్కొన్న అంశాలకు జవాబు యివ్వలేక కప్పదాట్లతో సమాధానాలు చెబుతూ అసభ్యమైన పదజాలంతో ప్రకటన యిచ్చుకున్నారు.

భగవంతుడు మరణించాడా?

"చో" నాటక ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 4

"మహమ్మద్ బిన్ తుగ్లక్"తరువాత చిత్రం నిర్మించినట్లు నాటకాలు రచించిన ప్రముఖ తమిళ హాస్యరచయితగా "చో" తమిళంలో ప్రసిద్ధి "ఎడిటర్ దెర్" అను నాటకం తెలుగు అనువాదాన్ని ఆంధ్ర ప్రదేశ్ నాట్య సంఘం గత నెల 27 వ తేదీ ఇబ్రహీం ప్రదర్శించింది. స్థానిక శ్రీ కనకదుర్గా కళా సమితి వార్షికోత్సవం సందర్భంగా ఈ నాటకం ప్రదర్శింపబడింది.

సమాజంలో ధనవంతులు, మరింత ధనవంతులుగానూ, పేదలు మరింత నిరుపేదలుగా గొప్ప, దీనమధ్య ఉన్న తారతమ్యం నానాటికీ అధికమవుతున్న ఈ రోజులలో భగవంతుడు ఉన్నాడని ఎందరు విశ్వసిస్తున్నారనేది ఇందులో ఇతివృత్తం.

ఈ నాటకాన్ని తెలుగులోనికి శ్రీమతి మండలాక వరవ్రతి అనువదించారు.

శ్రీయుతులు శ్రీ ఎం. ఎస్. మూర్తి, ఎం. వీరభద్రరావు, ఎం. సత్యనారాయణ, ఎస్. కబీర్‌దాసు, విన్నకోట విజయరాం, మూంటి రాజాబాబు, ఎస్. రాంబాబు, జి. వి. రామరాజు, పి. పి. కృష్ణారావు, ఎం. వెంకటేశ్వర్లు శ్రీమతి ఉషారాణి, వెంకట్ పేరా రామయ్య జి. ఆర్, రాజా యీ నాటకంలో నటించారు.

విశాఖలో పోలీసు హెడ్‌కాంకు శంకుస్థాపన

విశాఖపట్నం, అక్టోబరు 4

విశాఖపట్నం పోలీసు పెరేడ్‌గ్రౌండ్స్‌లో రు. 83 వేల వ్యయంతో నిర్మించనున్న పోలీసు కానిస్టేబుల్ హోమ్‌కు జిల్లాకలెక్టర్ శ్రీ అనంత శంకుస్థాపనచేశారు.

విశాఖపట్నంచెట్టి కానిస్టేబుల్స్‌కు హెడ్ కానిస్టేబిల్స్‌కు యిది అతిథిగృహంగా ఉంటుంది. వారిదగ్గరనుండి స్వల్పంగా అద్దె వసూలుచేస్తారు. హెడ్ కానిస్టేబుల్స్ పై హోదాగల పోలీసు ఉద్యోగులకు ప్రత్యేకంగా యిప్పటి పోలీసు క్లబ్ కొనసాగుతూవుంది.

విశాఖ జూనియర్ చాంబర్ ఎన్నికలు

విశాఖపట్నం, అక్టోబరు 4

విశాఖపట్నం జూనియర్ చాంబర్ అధ్యక్షులుగా శ్రీ పి. హెచ్. వెంకటరావు కార్యదర్శిగా, శ్రీ వి.వి.ఎ.ఎస్.శర్మ కోశాధికారిగా, శ్రీ పి. ఆదినారాయణ ఎన్నికైనారు.

దోహార్‌లో విముక్తి పోరాట విజృంభణ

(4 వ పేజీ తరువాయి)

లేవు. బయటినుండి వార్తలులేవు. కొత్త ఖైదీలు ఎవైనా వెళ్తేతప్ప కొరాన్ తప్ప మరో పుస్తకంలేదు. అదైనా సయ్యద్‌కు కంఠతావచ్చు. ఎంతగాకంఠతా వచ్చింపే ఏ మేధావితోనైనా ఆ పుస్తకం మీద పెద్ద చర్చ జరుగుతుంది.

ఒకరోజున తెలిసింది సయ్యద్‌కు చలసిన వాడుకూ వారి తాబేదార్లకూ వ్యతిరేకంగా వాస్తవమైన పోరాటం దోహార్‌లో జరుగుతోందని. అతని గుండె ఆనందంతో పొంగిపొర్లింది. అతని కామేడ్సు తిరుగుకి కూడా లేదు. వాళ్ళు యుద్ధం చేస్తున్నారు.

మొత్తం విముక్తి సంఘటనను బ్రిటిష్ వాళ్ళు నాశనం చేయలేకపోయారు. 1966 జూన్ 9 న లండ్ రెజ్జా, గిర్జాజీలలో బ్రిటిష్ సైనిక కేంద్రాలపై ఒకే వారి దాడులు జరిగాయి. దోహార్ కొండల్లో సాయుధ పోరాటానికి ఈ దాడులు నాంది పలికాయి. తిరుగుబాటుదార్ల శక్తి క్రమంగా పెరిగింది. మంచి ఆయుధాలు సంపాయించుకున్నారు. సైనిక దళాలు ఎర్పరచారు. తర్వాత ఈ దళాలన్నీ సమైక్యమై ప్రజా విముక్తిసేన ఎర్పడింది. కీలకమయిన పరిస్థితి మారింది. దోహార్‌కు ఎళ్ళినాన బ్రిటిష్ రక్షిత ప్రాంతాలను ఇదులు 1967 లో మేహపేకమైనదక్షిణ ఎమెన్ అవతరించింది.

1968 సెప్టెంబరులో వాడిహోమరిన్ విముక్త ప్రాంతాలపద్ద విముక్తి సంఘటన రెండవ మహాసభ జరిగింది. రక్షిత ప్రాంతాలన్నిటినుండీ బ్రిటిష్‌సేనను పారద్రోలడం, సుల్తాన్‌ను, షేక్‌ల అభివృద్ధి నిరోధక పాలనను అంతం చేయడం, కొంపలాకుల పెర్పాటును రద్దుచేయడం, పాఠశాలలు నామాలు అర్థిక, సాంస్కృతిక సంస్కరణలు ప్రవేశపెట్టి మనిషిని మనిషి దోపిడీచేసే పద్ధతిని రూపుమాపడం తమ లక్ష్యంగా ప్రకటిస్తూ మహాసభ తీర్మానించింది. అరేబియా బ్రిటిష్ పాలిత ప్రాంతాలన్నిటికీ సాయుధ పోరాటాన్ని విస్తరించి విప్లవకర గ్రూపులన్నిటినీ సమైక్యం చేయడంకోసం సంస్థ పేరును "పక్షియా జలంది అక్రమిత ప్రాంతాల ప్రజా విముక్తి సంఘటన"గా మార్చాలని ప్రతినిధులు నిర్ణయించారు.

ఈ సంఘటన 3 వ మహాసభ ఈ సంవత్సరం జూన్ మధ్యలో ఎశ్చిమ ప్రాంతంలో జరిగింది. బ్రిటిష్ రక్షిత ప్రాంతాలలో అన్ని ప్రధానమైన దేశభక్తి యోధ గ్రూపులను సమైక్యం చేయడానికి కృషి సాగించాలని ఈ మహాసభ లక్ష్యాన్ని నిర్దేశించింది. వలసవాదులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని విస్తృతంచేయాలనీ, గెరిల్లా దళాల సంఖ్యను పెంచాలనీ నిర్ణయించింది. ప్రజా సంఘటన ఎరిటిరోనే విప్లవ అగ్రగామి పార్టీ ఎర్పాటును కర్తవ్యంగా పెట్టుకున్నారు.

దోఫాఫ్ కొండల్లో సాయుధ పోరాటం

దోహార్ కొండల్లో సాయుధ పోరాటం లండన్ పాలకులను ఎప్పుడూ బాధిస్తూనే ఉంది. వారి కీలకమయిన ప్రయోజనాలు, బ్రిటిష్ మాట కంపెనీలు గుండె అంతులేని లాభాలు, అన్నీ గుండుగోళంకా పడ్డాయి. దోహార్‌లోని విప్లవోద్యమం అదుపుకాలం లోనే బ్రిటిష్ పాలిత ప్రాంతాలన్నిటికీ వ్యాపించింది. బ్రిటిష్ వలసవాదులకు పెద్ద కోటలుగా వెలిసిన పూడర్ ప్రతుత్యాగ క్షేత్రతను అడ్డుకుమ్ము త్వరితం చేసింది. ఒమాన్‌లో విప్లవ బీన్ తైమూరీ సిద్ధ సుల్తాను విరమణశక్తం పట్ల తీవ్ర అసంతృప్తి పెరుగుతోంది తైమూరీ దాదాపు వ్యాపారాన్ని ప్రోత్సహించాడు. దొంగాడు చేసుకొనాడని, కళ్ళకళ్ళు పెట్టుకో కూడదని, రేడియో, గ్రామఫోన్, సినిమాలలో ప్రయాణించడాన్ని నిషేధించాడు. స్థానికంగా అపారమయిన సుంకాలు విధించాడు. ఈ సుల్తాన్‌ను తొలగించాలని బ్రిటిష్ నిర్ణయించింది.

సుల్తానురోజాలు దగ్గర ఎడ్డాయి. గత సంవత్సరం జూలై 18 వ 'ఎకనమిస్ట్' పత్రిక ఇలా వ్రాసింది: "5 రోజుల తర్వాత దాదాపు రెండువందల మంది పాయుధులై సలాలా భవనంలోకి విరుచుకు పడ్డారు. సుల్తాన్ తన రాజీనామా చేయమన్నారు. అక్కడ ఉన్న విశ్వాస పాత్రులయిన దాని సల సాయంతో దాడి దార్లపై సుల్తాన్ పోరాడాడు. ఒక రహస్య మార్గంగుండా పారిపోవడానికి ప్రయత్నించాడు. అతన్ని ఎలా ఖండించారో ఎప్పుడూ బయట పెట్టలేదు అయితే ఇది మాత్రం సుల్తాన్ అంగరక్షకులుగా ఉన్న బ్రిటిష్ పైన్యాధికారి కల్నల్ జర్నహార్ తోక్యంతోనే జరిగిందని మాత్రం ఖచ్చితంగా తెలుసు. దాదాపుగా గాయపడ్డ సుల్తాన్‌తో ఇతడే రాజీనామా చేయించాడు. కొద్దిగంటల తర్వాత అతను బ్రిటిష్ విమానంలో విదేశాలకు వెళ్ళిపోయాడు. ఇది "దారి ద్రాత్మిక" పోటు అని ఈ దేశంలోని మానవ ఒనరుల్ని దోపిడీచేసే అమెరికా పెట్రోలియం అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వ్రకటించాడు.

ఈ కుట్రవార్త విన్న పూడర్ బూర్జువా వర్గపక్షం హర్షం ప్రకటించింది అయితే సైన్యం ఎప్పటిలాగే అధికారంలో వుంటే, కనీస భవిష్యత్తులో నయినా "ఒమానీకరణ" గురించి విసదాకయినా బ్రిటిష్ నిరాశ రిస్తుందని ప్రజలకు ఓమానీకుల తెలుసు. ఎప్పటి లాగే బ్రిటిష్ గూడచారి శాఖ అక్కడ జాగ్రత్తగా పాగివేస్తోంది. ఈ రోజువరకు తమ స్వతంత్ర ప్రభుత్వం ఎప్పుడు చేసుకోవాలికి ఒమాన్‌కు సిద్ధంగా లేదు.

అసంతృప్తి చెందిన వారిని దల్ల బయట్టామని అనుకున్న అధికార్లు రాజకీయ ఖైదీలను క్షమాదానం చేశారు, బతికున్న వారిని పదుపరి అయ్యారు. ఎవరో కొద్దిమంది సంవత్సరాల తరబడి జైలు శిక్ష అనుభవించడంతో పోరాటానికి స్వస్తి చెప్పారు. మొత్తం మీద విముక్తిపక్షం వారికి అత్యధికులు దక్షిణ ఎమెన్ గుండా దోహార్‌లో తమ కార్యకలాపాలు చేస్తున్నారు.

ఒక రోజుపై నుండి విమాన విధ్వంసక కేంద్రం ఇంగ్లాండ్ వైపుకి చూస్తోంది. అక్కడ ఒక విముక్తి సంఘటన శిక్షణా కేంద్రం ఉండేది. అప్పుడు అక్కడి మిలిటరీవల్ల చంపివేశారేగాని కొన్ని గుడారాలు, బాంబులవల్ల పడ్డ బిలాలు, ప్రేంచిలా ఫాస్ఫరస్ బాంబులవల్ల నల్లగా మాడిపోయిన భూమి. ఈ శిథిలాలు



గెరిల్లా శిక్షణ పొందుతున్న దోఫార్ వీరులు

— ఫోటో బాసిలియన్

పక్కాలలో భాగీ చేశారు. మిగిలిన భాగీ ప్రాంతంపై బ్రిటిష్ విమానాలు బాంబులు వేశాయి. అయితే భారీ మరతుపాకి కాల్పులు ఆ విమానాలకు సమాధానం చెప్పాయి. దోహార్ విముక్త ప్రాంతంలో విమాన విధ్వంసక కేంద్రం చూడడం నాకొక్క తగ్గర రెండు సంవత్సరాలలోనూ, అంతకు ముందెప్పుడూ లేనంత పెద్దఎత్తున విమానదాడులు చేశారు. ఈ ఆకాశ దాడులు మన తలపై గర్జించడమేగాక ఉండడంకష్టం. మేమున్న ప్రాంతం మాత్రం చాలా అదృష్టవంతమైనది. ఇక్కడ బాంబులు కంటలూ, కాల్పుల అవశేషాలూ ఏమీలేవు

శత్రు విమానాలను మరతుపాకి కాల్పులు ఎదుర్కొన్నాయి, తమ విమాన విధ్వంసక దాడుల విజయాలను రుజువుగా కూలిపోయిన బ్రిటిష్ విమాన చిహ్నాలను నా దోహార్ మిత్రులు చూపించారు. అయితే ఈ విమానాలు కూలిపోయినట్టు ప్రసంగానికి తెలియదు.

ఇతర దేశాలలో మాదిరిగానే తమ స్వాతంత్ర్యంకోసం దోహార్ ప్రజానీకం అయుధాలు చేపట్టారు. వలసవాదుల అనాగరికత్వం, తిరుగుబాటు జ్వాలల్ని ఆర్పలేకపోయింది. పైగా అది జూపుపట్టు పెంచింది. వేలాది మంది యువకులు ప్రజా విముక్తి సేనలో ప్రవాహాలా చేరుతున్నారు. ఆ కొండల్ని కంచుకోటగా మార్చింది విముక్తిసేన. ఈ శిబిరాలలో వందలాది మంది సైనిక శిక్షణ పొందుతున్నారు.

గెరిలా శిక్షణ

...నిర్దాక్షిణ్యంగా విప్పులు చెడుతున్నాయి నూర్యుడు. అతనికి సిగలోహాడా 40 డిగ్రీల సెంటీగ్రేడు వేడిఉంది. ఇన్‌స్ట్రక్టర్లు చురుగ్గా ఉత్తేజిస్తున్నారు. శిక్షణ పొందుతున్న యువకులు, యువతులూ అందరూ సమానమయిన బాధ్యతలు నిర్వహించాలి. నేలమీద ప్రాకాలి, పరిగెడతాలి. తుపాకి మడతపెట్టాలి, బానెట్‌తోనూ కొట్టడం నేర్చుకుంటాం. బానెట్ యుద్ధం గురించి అక్కడ పాఠం సాగుతోంది. మరో దగ్గర - శిక్షణ తీసుకునే వారంతా నెలమీద దూకారు. శత్రువుపంపే ఎలా గురిపెట్టాలో చూసి కాల్పులు జరిపారు. దగ్గరలోనే ఇంకో గ్రూపుంది. మరతుపాకి విభాగాలను వారు అభ్యసం చేస్తున్నారు.

పాఠం అయిపోయింది. దగ్గరలోఉన్న పిట్టగుంట దగ్గరకు యువకాడెట్లందరూ పోటీపడి ఎగిశిగ్గారు. అది చాలా మందికి గుంట. ఆవులు, మేకలు, ఒంటెలు అన్నీ అక్కడే నీళ్ళు తాగుతాయి. ఆ వేడినీటిలో మేముకూడా పిదాలు తడుపుకున్నాం

కొద్దిరోజుల్లోనే శిక్షణ పొందేవారు యుద్ధరంగం అలవరచుకుంటారు. నిక్షేపాన్నుంచి దమవడం, ప్రాయోగం నేర్చుకుంటారు. వీరిపిల్లలతోపాటు రాజకీయ శిక్షణ ఇస్తూ ఉంటారు.

రాజకీయ పాఠశాల

రాజకీయ తరగతికి హాజరుకమ్మని ఓ సాయంత్రం నన్ను క్యాంప్ కమాండర్ ఆహ్వానించాడు. అతను విద్యార్థులంతా గుండ్రంగా నేలమీద కూర్చున్నారు. ఎవరు అరెబియా నీలాకాశంలో చుక్కలు మిణుకు మిణుకు మంటున్నాయి. వాళ్ళు కూర్చున్న పిరాలెట్టిపిరిపిరిపిల్లేంగా వలయగుకూడా నేలపు నున్నాయి. మధ్యలో ఎవరన్న పిరెట్టు కాచుకోవాలనుకోండి - కొక్కానుగాని దొరికినాగాని, ముఖానికి అడ్డుపెట్టుకుని అక్కడు కాచ్చుకుంటారు.

"విప్లవం పేరిట, విప్లవంలో మరణించిన వారి పేరిట" కమాండర్ మొదలుపెట్టాడు. సమాజంలో మహిళల పాత్రగురించి వారిపై పోపడి గురించి ఆయన చూపాడు నేటికీ ప్రొడ్యూడర్ సమాజంలో వాళ్ళు అర్థ దాసులుగా ఉన్నారని అన్నాడు. మనిషిని మనిషి దోపిడీ చేయకోని దేశాలలోనే మహిళలు పూర్తి విముక్తి అంది అన్నాడు

అన్న ప్రారంభమయింది. (అతనిపేరు) పేర్కొనుతూ తనకి మాట్లాడాలని ఉందనే ఉత్సాహాన్ని ప్రదర్శించాడు. నూరున అవలంబించి ప్రజాతంత్ర విశ్వాసముందో వారి మాటల్లో వ్యక్తమైంది. శిక్షకులు, గొప్పగా కావడం కాదు దానివల్ల విడ్డలైన వారంతా ఈ సమస్య, ఇంకా ఇతర సమస్యలపై గొప్ప ఆసక్తితో తర్కించారు.

ప్రజా విముక్తి సంఘటన నాయకత్వం ప్రధానంగా మహిళల సమస్యపై కేంద్రీకరిస్తుంది, వాస్తవానికి దారిలో లక్ష్యం ఉంది. ఈ కొండల్లో మహిళలే అత్యధికులు. యువకులు ఎప్పుడూ పనుల్లోకి పోతుంటారు.

విముక్త ప్రాంతాలలో నేను మొదటిసారిగా పర్యటించినప్పుడు కూడా ఇక్కడ లెనిన్ రచనల ఆరిజినల్ అనువాదాలను ఎంతో శ్రద్ధతోచదవడం గమనించాను. ఇక్కడవారికి మార్క్సిజం లెనినిజంలో ఆసక్తిపైన ఆసక్తి ఉంది. (ఒకటి మాత్రం విచారకరమైన విషయం ఎందుకంటే కొన్ని చార్లు విముక్తి సేన కార్యకర్తలకు మార్క్సిజం లెనినిజం బోధనలను వ్యతిరేకిస్తున్న (గంథాలయములు) దోహార్‌లో ప్రజలు ఒకర్నొకరు "కామ్రేడ్" అని సగర్వంగా పిలుచుకుంటారు. సూతన బూర్జువా వర్గానికి పూడర్ ప్రతుత్యానికి ప్రజావిముక్తి సంఘటన బూర్జువా చూడడంకోసం వలసవాదులు ఒకర్నొకరు "కామ్రేడ్" అని సగర్వంగా పిలుచుకుంటారు. సూతన బూర్జువా వర్గానికి పూడర్ ప్రతుత్యానికి ప్రజావిముక్తి సంఘటన బూర్జువా చూడడంకోసం వలసవాదులు దీనికి "కమ్యూనిస్టు" అని ముద్రవేశారు. వాళ్ళపాలన ఎత్తుగడే ఇక్కడా అరేబియాలోని ఎక్కడో ఓమూలన్న వెనుకబడిన తమ ప్రాంతంలో విప్లవభావాలని రూపొందించడంలో మార్క్సిజం లెనినిజం పెద్ద పాత్ర వహిస్తున్నాయి. ఇది ఈ కాలపు సూత్రం. తమ దేశానికివాస్తవమైనవిముక్తికోరుకునేవారు సోషలిజమార్గంగురించిఆలోచించకతప్పదు.

దోహార్‌కు మొత్తం ఒమాన్‌కు ఇది చాలా కష్టమైన మార్గం. యువ విప్లవకారులు కనాలు వలన వాడాన్నేకాక పూతన కాలంనాటి వెనుకబాటుతనాన్ని కొండజాతి విజేతల్ని అధిగమించారు.

ప్రజావిముక్తిసంఘటన బహుముఖీన మైన తమ లక్ష్యాన్ని అంకితమైన విప్లవకర పైనిలుపుతూ తమపాత్ర చేసింది. వారిలో గొప్ప క్రమశిక్షణాస్వభావం సోదరభావం ప్రాణాన్నయినా త్యాగంచేసే సర్వసన్నద్ధం ఉన్నాయి. "విముక్తి కృషికాని పోరాటయోధుల పక్షం పోషిస్తున్నారు మరింత త్వరితంగా పెరుగుతుంది". నేను దోహార్‌లో అనేకచోట్ల ఈ మాటలు విన్నాను. ఈమాట గొప్పదత్వంకోసం దాన్ని గాని, ఉగ్ర వాదానికి చిహ్నంగాగాని కన్పించలేదు.

విముక్తి సంఘటన నాయకత్వంలోని సభ్యులొకరు గతంలో నా ప్రయాణాన్నే తోడుగా ఉన్నారు. నాకాయన ఏడెన్‌లో కన్పించారు, ఆయనకు గాయాలు తగిలాయి. అక్కడ వైద్యం తీసుకున్నాడు. మేము కలుసుకునే పరికి ఆయన తిరిగి తన స్థానానికి రానున్నాడు. మరొక మిత్రుణ్ణి ఒక శిక్షణా కేంద్రంలో చూశాను. బక్కచిక్కిన్నగా ఎండిపోయిన శరీరంతో ఉంటాడా మనిషి. అన్నదే ఆయనొక యుద్ధరంగంనుంచి తిరిగి వచ్చాడు. శత్రువుకాల్పులకింద టీ తయారు చేసుకోవడం ఎంత ఇబ్బందిగా వుంటాందో చెప్పాడు. నాయుడవమిత్రులకోసం ప్రశ్నించాడాను. అక్కడ ఉన్న గుంపులోని చాలా మందరూ తరలు వంటేశారు, ఒకత్యక్తి గతగాడ జేబులోచేయ్యి పెట్టినట్లోకరవత్రంలున్నాడు. అందుకే నా మిత్రుడి ఫోటో వుంది. యుద్ధంలో వీరమరణంపొందాడన్న విషయం అక్కడివారికి తెలుసు. కమాండర్లు కమిసార్ల ప్రతిష్ఠ ఎంతో పెరిగింది. పిల్ల పిల్ల వాళ్ళని ప్రతిక్షిప్తమైన పనుల్ని వాళ్ళు నిర్వహిస్తున్నారు.

ఒంటెలు మోసే కేంద్రంగా ఉపయోగించే ఒక గుహలో గాయపడిన యువ సైనికుడు తన మిత్రుణ్ణి కలుసుకున్నాడు. అక్కడ పాటించే సాంప్రదాయ రీత్యాతాను తమ కళోలాను మూసాడు. ఒకరొకరు ఒత్తుకొని సెలవులో ముద్దుపెట్టుకున్నారు. కలదాక క్రింద కూర్చున్నారు. పలాలాపద్ద ఆడుతున్న పోరాటం గురించి క్రొత్తగావచ్చిన మిత్రుడు ఇలా చెప్పాడు.

"రెండవరోజు మేము బ్రిటిష్ సైనిక కేంద్రంపై దాడిచేశాం. గ్రెనేడ్లతోబేరక్స్‌ను పేల్చివేశాం" అన్నాడు.

"ఓహ్! నాకు భయం వేస్తూంది ఇక్కడ్నీ ఎక్కడా (గేనేడ్లు ఎవరిచేతనో నాకుంచి దెబ్బతిన్నది." గాయపడ్డ యువకుడన్నాడు.

దేశంలోని దేశంలో కేవలం కూలిపోనం పోరాడుతున్న ఎ.బ్రిటిష్ కిరాయి సైనికులైనా ఈ విముక్తిసేనలకు సరిపోలేరు. అమానుష ప్రజలను కాల్చడానికి బ్రిటిషాను చుట్టు ముట్టడానికి మహాపక్షాన వస్తారు. కాని ఈ క్లిష్టమైన కొండప్రాంతాల్లో పోరాడ మంటే ఎమోషాలాడు.

దోహార్ కొండల్నుంచి బ్రిటిష్‌వారిని, వారి కిరాయి మూకల్ని పూర్తిగా పారద్రోలాలు. ప్రస్తుతం ప్రజావిముక్తి సేన నాయకత్వం దోహార్‌ను నాలుగు సైనిక రాజకీయ జోన్‌లుగా విభజించింది. వైద్య విభాగం హోలిమిన్ విభాగం. రెడ్‌క్రాస్ విభాగం. తూర్పు విభాగం. అక్కడ రేడియో ప్రసారాలు ఇంగ్లీషు, అరబిక్ భాషలలో ప్రసారమయ్యాయి. ఎక్కువ అవసాంద్రత గల ప్రాంతాలు రెడ్‌క్రాస్ విభాగం. తూర్పు విభాగం. అక్కడ రేడియో ప్రసారాలు పోరాటాలు సాగుతాయి అర్ధరాత్రిన కొండల మీదున్న మనుషుల్ని ప్రజలు ఆ ప్రాంతానికి దిగి వలసలు వస్తాయి. ఆ సమయం చుట్టూ మాట్లాడ తీగె బంటాయి. వీరు నగరంలోపల ఉన్న విమానాశ్రయంపై ఇతర కేంద్రాలపై దాడి చేస్తారు. సైనిక వాహనాల ప్రయాణాన్ని నిరోధించడం కోసం మార్గాలలో పాతరలు పాతిపెడతారు.

ప్రజా విముక్తి సంఘటన వట్టి మాటలు కట్టిస్తేసాలు. దాని ప్రతిదేశకు గ్యారంటీ ఉంటాయి. కాని విముక్తి సంఘటన చాలా పనులు చేసింది తీరప్రాంత గ్రామంలో సహజమైన నీటి బుగ్గ ఉంది దాని నీరంతా ప్రక్కనవున్న బురదలో పోతుంది అక్కడ అన్నీ పాముమాంటాయి కొద్ది నె

విశాలాంధ్ర

1971 అక్టోబరు 5 మంగళవారం

భారత్-సోవియట్ ప్రకటనపై బంగ్లా ప్రభుత్వ హర్షం

బంగ్లాదేశ్ సమస్యపై ఇటీవల మాస్కోలో భారత-సోవియట్ దేశాల సంయుక్త ప్రకటన, బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి ద్రోహం చేసిం[illegible] మన దేశంలో కొందరు వెలిబుచ్చుతున్న కుశంకలకు [illegible] ప్రభుత్వ ప్రకటనే సరియైన సమాధానం కాగలదు.

భారత-సోవియట్ సంయుక్త ప్రకటనలో సూచించిన మూడు మూల సూత్రాలు బంగ్లాదేశ్ పూర్తి స్వాతంత్ర్యానికి తోడ్పాటును ప్రకటించడానికి దారితీసే విధంగా ఉన్నాయని ముజిబ్‌నగర్‌లో అక్టోబరు 2 వ తేదీన సమావేశమైన బంగ్లాదేశ్ ప్రభుత్వం తన హర్షాన్ని ప్రకటించింది

భారత-సోవియట్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్న మూడు సూత్రాలు యివి: "తూర్పుబెంగాల్ ప్రజల అభీష్టాన్నే పరిగణనలోకి తీసుకోవాలి. వారి స్వతస్సిద్ధమైన హక్కులను గుర్తించాలి. వారి చట్టబద్ధమైన ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి."

7½ కోట్ల బంగ్లాదేశ్ ప్రజలు నే డనుక్షణం తమ రక్తం ఎందుకు ధారపోస్తున్నారో అట్టి లక్ష్య సాధనకు - బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సాధనకు - ఈ మూడు సూత్రాలు దోహదం చేయగలవని బంగ్లాదేశ్ ప్రభుత్వం విస్పష్టంగా ప్రకటించింది.

బంగ్లాదేశ్ సమస్యను సోవియట్ నాయకులు పూర్తిగా అవగాహన చేసుకోవడాన్ని ఈ సంయుక్త ప్రకటన ప్రతిబింబించు తూందనికూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

బంగ్లాదేశ్ కు రాజకీయ పరిష్కారం అంటే 1970 ఎన్నికలలో ఎన్నికైన తూర్పు బెంగాల్ ప్రజా ప్రతినిధులకు రాజకీయాధికారం అప్పగించడమే తప్ప వేరుకాదు. అప్పుడే తూర్పు బెంగాల్ ప్రజల అభీష్టాన్ని పరిగణనలోకి తీసుకొనడం. వారి స్వతస్సిద్ధమైన హక్కులు చట్టబద్ధమైన ప్రయోజనాలను నెరవేర్చడం సంభవమౌతుంది

భారత్-సోవియట్ సంయుక్త ప్రకటన వెలువడిన అనంతరం మాస్కోలో భారత ప్రధానికి పీడ్కోలు యిస్తూ సోవియట్ ప్రధాని కోసిగిన్ "పాకిస్తాన్ ప్రజాతంత్ర శక్తులకు సోవియట్ యూనియన్ సానుభూతి వుంటుందని అక్కడి ప్రజలపై జరుపుతున్న ఘాతుకాలకు సోవియట్ ప్రజానీకం మద్దతు యివ్వబోదని" విస్పష్టంగా ప్రకటించారు.

భారత ఉపఖండంలో సైనిక సంఘర్షణ సామ్రాజ్యవాదులకు మాత్రమే సంతోషదాయకంగా ఉంటుందని ఇట్టి సైనిక సంఘర్షణను నిరోధించడంపట్ల సోవియటు ఆసక్తితో వుంటుందని సోవియటు ప్రధాని చెప్పిన మాటల అంతర్యాన్ని ఈ సందర్భంలో అర్థం చేసుకోవటం బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని కోరే వారందరి విద్యుక్తధర్మం.

బంగ్లాదేశ్ సమస్యపై భారత-పాక్‌ల మధ్య యుద్ధం రగిలించాలనీ, తద్వారా ఆసియా ఉపఖండాన్ని యుద్ధజ్వాలల్లో ముంచి తన దురాక్రమణ పథకాలను నెరవేర్చుకోవాలని, అమెరికా సామ్రాజ్యవాదుల దుష్ప్రచారం. దురదృష్టవశాత్తు మావో పిడివాద నాయకత్వాన చైనా కూడా బంగ్లాదేశ్ సమస్యపై పాకిస్తాన్‌కు మద్దతుయిస్తూ బంగ్లాదేశ్ ప్రజల స్వతంత్ర పోరాటానికి వెన్నుపోటు పొడవటమేకాక, భారత్‌పై పాకిస్తాన్‌ను ఉసికొల్పడానికే సమకట్టింది.

అమెరికా, చైనా దుష్ట యత్నాలను సమ్ము చేయడానికి భారత ఉపఖండంలో యుద్ధ జ్వాలలను నివారించడానికి అదే సమయంలో బంగ్లా దేశ ప్రజల అభీష్టాన్ని నెరవేర్చడానికి సోవియట్ ప్రభుత్వం దూరదృష్టితో తన రాజనీతిజ్ఞతను ప్రదర్శించుతూంది, బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి అన్ని విధాలా ఆదరణలో తోడ్పడుతూంది. భారత్-సోవియటు ఒప్పందం కూడా ఇందుకు తోడ్పడుతూంది.

సామ్రాజ్యవాదుల కుట్రలను, చైనా దుందుడుకు వాదుల విధానాలను కావాలని విస్మరించుతున్న బాధ్యతా రహితులు మాత్రమే భారత-సోవియటు సంయుక్త ప్రకటన బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి విద్రోహం చేస్తున్నదని కుశంకలు వెలిబుచ్చుతారు.

అట్టి కుశంకలు లేవదీసే సంకుచిత వాదులకు బంగ్లాదేశ్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటనే తిరుగులేని జవాబు.

ముజిబుర్ రహిమాన్‌ను విడుదల చేసి, తూర్పుబెంగాల్ ప్రజల చట్టబద్ధ ప్రయోజనాలను నెరవేర్చాలన్న కోర్కె వెనుక ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించుతున్న సోవియటుకన్న, నేడు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యపోరాటానికి నిజంగా తోడ్పడుతున్నది మరెవరు?

కర్నూలుజిల్లా మాజీ సైనికుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

కర్నూలు, అక్టోబరు 4

కర్నూలుజిల్లా మాజీ సైనికుల సంఘానికి ఇటీవల ఎన్నికలు జరిగాయి. కర్నూలులో జరిగిన యీ సమావేశంలో అధ్యక్షులుగా శ్రీ ఎన్. వెంకిటన్, ఉపాధ్యక్షులుగా శ్రీ సి. కె. నాయుడు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పై. దేవదానం ఎన్నికైనారు. మరి ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

భార్యహత్యానేరంపై యావజ్జీవ శిక్ష

పిఠాపురం: అక్టోబరు 4

ఎలమంచిలి తాలూకా కొట్టాలి గ్రామానికి చెందిన శ్రీ కాళ్ళ కృష్ణమూర్తికి జిల్లా సెషన్సుజడ్జి శ్రీ శ్రీరంగనాయకులు యావజ్జీవ శిక్ష విధించారు.

శ్రీ కాళ్ళ కృష్ణమూర్తి తన భార్య శ్రీమతి సీతారత్నమును హత్య చేశారనే నేరారోపణపై యీ తీర్పు యివ్వబడింది.

దాస్య శృంఖలాలను ఛేదించేందుకు దోఫార్‌లో విముక్తి విప్లవ జ్వాలలు

